# నీతి నిమిత్తము హింసింపబడువారు

## Persecuted for Righteousness

*నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డ మాటలెల్ల పలుకు నప్పుడు మీరు ధన్యులు, సంతోషించి ఆనందించండి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి. మత్తయి 5:10-12.*

## ఉపోద్ఘాతం

మన వాక్య భాగంలో యేసు ఈ వైఖరిని తెలియజేయడానికి ముందు క్రైస్తవ వ్యక్తిత్వ అభివృద్ధి కొరకు ఏడు ఉద్రేక వైఖరులను తెలియజేసాడు. ఒక్కొక్కటి పవిత్రత కోసం క్రైస్తవులైన మనం అవలంభించాల్సిన సవాలైయుంది. మానవాళిని సృజించటం కోసం దేవుని ఉద్దేశం మరియు పవిత్రతలో క్రైస్తవ గురి అనేవి ఈ క్రింద లేఖనంలో వివరించబడింది:

*దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. రోమా 8:28, 29.*

యేసు చెప్పిన చివరి ధన్యత బాగా కష్టతరమైన సవాలైయుండవచ్చు. యేసు బోధించిన ఏడు అందమైన వైఖరులను కలిగియున్న వ్యక్తి ఖచ్చితంగా ప్రతి ఒక్కరి చేత ప్రేమించబడతాడు. అయినా, మనం హింసను ఆశించాలని యేసు మనల్ని హెచ్చరిస్తున్నాడు. మన హింసలు అనేవి నీతి నిమిత్తమైతే అవి ఆశీర్వాదములని మనం తప్పక భావించాలి. ఇది క్రమమైన సబబైన శ్రమ. తగ్గింపును చూపించటానికి శ్రమపడాలని యేసు ఎన్నడూ బోధించలేదు. అనుదినం జరుగుతున్న అనేక శ్రమలు క్రమం కాని శ్రమలు. ఇది నేర్చుకోవడం కాదు లేదా గుణాన్ని నిర్మించుకునే సాధకం కూడా కాదు.

ప్రజలు శ్రమ నుండి తప్పించుకోవడానికి సహజంగా ఎదురుచూసే ఆలోచనకు ఇది ప్రతికూలంగా ఉంటుంది. సాధారణంగా లోకానికి "సువార్తను ప్రకటించటం" అనే దానికి వ్యతిరేకంగా ఆలోచిస్తే అది సాంస్కృతిక విప్లవాత్మక ఆలోచనా విధాన మవుతుంది. "యేసు నొద్దకు రండి, శ్రమపడండి" అనే అంశంతో ఒక సువార్త కూడికను ఊహించగలరా? ఈ ప్రశ్న మనలో కొంత మంది యొక్క కనుబొమలను పైకి లేపవచ్చు. మన క్రమమైన శ్రమలో ఆశీర్వదింపబడడం అనే భావనతో కూడిన స్వభావాన్ని వృద్ధి పరచుకోవడానికి మనం తీవ్రంగా ఆలోచించక ముందు మనలో ఎక్కువ మందికి "సంపూర్ణ దృక్పథం యొక్క మార్పు" అనేది అవసరం. మన వైఖరులు మన వ్యక్తిత్వాలను తయారుచేస్తాయి. సంపూర్ణ దృక్పథం యొక్క నిర్వచనం కోసం ఆరో పాఠం ఉపోద్ఘాతంలో ఫిలిప్పీ. 4:8కి సంబంధించిన మాటలను తిరిగి చూడండి. నిజానికి మన సంపూర్ణ దృక్పథం అనేది మన జీవితాలలో మనం సంఘటనలను ఎదుర్కోవడానికి మనం ఉపయోగించే విలువలే. "మంచిది, నేను అనుకున్నట్లుగానే" అని మనం తరచూ వినే ఈ మాటను బట్టి వివరించబడుతుంది.

నీతి నిమిత్తమై శ్రమపడు వైఖరిని వృద్ధి చేసుకోవడానికి ముందు ఒక క్రైస్తవుడు తప్పక కలిగియుండాల్సిన దైవికమైన సంపూర్ణ దృక్పథాన్ని గూర్చి తెలుసుకునేలా క్రింద ఉన్న విషయాలను మరియు సంబంధిత లేఖనాలను చూద్దాం.

1. యేసు తన కొరకు మరియు తన శిష్యుల కొరకు కలిగియున్న శ్రమపడటాన్ని గూర్చిన దృష్టి:
   - ఎ. యేసుక్రీస్తు యొక్క పరిచర్య విజయం వ్యక్తిగత శ్రమను గూర్చిన ఆయన స్వంత వైఖరిపై ఆధారపడి ఉంది. (లూకా 4:18,19; 9:21,22).
   - బి. యేసు పరిచర్యలో భాగంగా ఉన్న బాప్తిస్మమిచ్చు యోహాను, చెరసాలలోనికి త్రోయబడ్డాడు. యేసు యొక్క గుర్తింపు మెస్సీయా వలె ఉందో లేదో విచారించటానికి అతడు తన శిష్యులను పంపాడు. యేసు తన పరిచర్య జరుగుతుందని అతనికి అభయమిచ్చాడు. విజయం కొరకైన ఆధారంగా యోహాను శ్రమను అంగీకరిస్తే అతడు ఆశీర్వదింపబడతాడని ఆయన తెలిపాడు (లూకా 7:22, 23).
   - సి. యేసుక్రీస్తు "రెండవ రకపు" నేలగా వర్ణించిన ప్రజలు శోధన చేత క్రమశిక్షణను అంగీకరించని వారైయున్నారు (లూకా 8:13). నీతి నిమిత్తమై హింసింపబడే టప్పుడు వారి వ్యక్తిత్వాలలో శ్రమపడే ఆరోగ్యకరమైన వైఖరి కొదువగా ఉంది.
   - డి. యేసు పన్నెండు మంది శిష్యులకు అప్పగించే పనిని వారు చేయుటానికి ఈ వైఖరిని అభివృద్ధిపరచుకోవాల్సిన అవసరత వారికి ఎంతైనా ఉందని ఆయన తెలియజెప్పాడు (లూకా 12:11, 12).
   - ఇ. యేసు శిష్యులు ఎవరో మరియు యేసు శిష్యులు కాని వారు ఎవరో ఆయన తెలియజేసాడు (లూకా 14:27).
2. శ్రమ యొక్క విలువను గూర్చిన పౌలు సంపూర్ణ దృక్పథం. చూడండి: రోమా 6:19-23; 1 కొరింథీ. 9:24-27; 2 కొరింథీ. 1:8,9.

ఎ. శ్రమ, నిరీక్షణ, బలమైన గుణం మరియు మహిమ అనే వీటి మధ్య అతడు సంబంధాన్ని తయారు చేసాడు (రోమా 5:1-5).

బి. శ్రమ మరియు ఆదరింపబడటం మధ్య అతడు సంబంధాన్ని తయారు చేసాడు (2 కొరింథీ. 1:3-7).

సి. శ్రమ మరియు జీవం మధ్య అతడు సంబంధాన్ని తయారు చేసాడు (ఫిలిప్పీ. 3:10, 11).

3. "శరీర విషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలము ఇక మీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనునట్లు పాపముతో జోలి యిక నేమియులేక యుండును." అని పేతురు అన్నాడు. 1 పేతురు 4:1.

4. హెబ్రీ పత్రిక గ్రహీతలు శోధనల చేత కలిగే క్రమశిక్షణ విలువను వారు గమనించాలని గ్రంథకర్త గురిని కలిగియున్నాడు. మొదట వారు వెలిగింపబడి నప్పుడు "నీతి నిమిత్తమైన శ్రమ"ను వారు అంగీకరించారు. కాని ఈ పత్రిక వ్రాయబడిన సమయంలో ఈ శక్తివంతమైన వైఖరిని వారు పోగొట్టుకున్నారు (హెబ్రీ. 10:32-39). వారికి ఏమి జరిగింది? వారు యేసు పరిచర్యలోని గురికి సంబంధించిన దృష్టిని పోగొట్టుకున్నారు. "కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాషించు ఆయన హెచ్చరికను మరిచితిరి." హెబ్రీ. 12:5. యేసు పరిచర్య ఏమిటంటే దేవుని కుటుంబంలో మహిమకు అనేకమంది కుమారులను తీసుకురావటమే (హెబ్రీ. 2:10). పిల్లలను ప్రేమించే తల్లిదండ్రులు వారిని క్రమశిక్షణలో పెడతారు అలాగే దేవుడు కూడా చేస్తున్నాడు (రోమా 12:4-12). తల్లిదండ్రులు నీతి నిమిత్తమై క్రమశిక్షణను కనుపరచినప్పటికీ, క్రమశిక్షణ అనేది బిడ్డలకు శ్రమగా ఉంటుంది. ఈ కార్యంలో ఉన్న ప్రయోజనాన్ని బిడ్డలు గనుక, చూడటం నేర్చుకుంటే వారు దీవింపబడినట్లుగా భావిస్తారు. మిగిలినవారు తప్పకుండా హింసింపబడినట్లుగా భావిస్తారు. ఇది సహజంగా జన్మించిన బిడ్డలకు మరియు ఆత్మీయ జన్మ ద్వారా జన్మించిన బిడ్డలకు నేర్చుకునే సాధకమై వుంది (యోహాను 1:12, 13).

## పాఠం

ఒక సూత్రాన్ని ప్రయోజనమైనదిగా ప్రజలు చూడలేకపోతే వారి అలవాట్లలో ఈ సూత్రాన్ని వారు ఉపయోగించరు అనేది మనమందరం ఒప్పుకునే వాస్తవం. యేసుక్రీస్తు చెప్పిన ధన్యతలు వ్యక్తిత్వ అభివృద్ధి కోసం ఉద్దేశించబడ్డాయి. వ్యక్తిత్వం అనేది అలవాట్ల రూపంలో వ్యక్తపరచ బడుతుంది (మత్తయి 7:17,24). క్రైస్తవులమైన మనం యేసు పరిచర్య యొక్క గురిని గూర్చిన దృష్టిని కోల్పోయినప్పుడు, మనం శోధన చేత వచ్చే క్రమశిక్షణను ఏ మాత్రం అంగీకరించము. అయిననూ, మనం, యేసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వాన్ని, గుణాన్ని వృద్ధి చేసుకోవాల్సిన అవసరత ఉంది (కొలొస్స. 1:27). మన నిత్యమైన వారసత్వంతో కూడిన కుమారత్వం అనేది శ్రమ కొరకు బహుమానమై వుంది (ప్రకటన 21:7). యేసు వ్యక్తిత్వాన్ని మన గురిగా కలిగి యుండి ఈ లోకంలో మన జీవితాన్ని దృష్టించినప్పుడు, శోధనల యొక్క అవసరతను మనం గ్రహిస్తాం. ఇది నేర్చుకునే ప్రక్రియ. ఈ నేర్చుకునే ప్రక్రియ మన అనుదిన జీవితమై వుంది. లోకం మన తరగతి గది. మధ్యలో విశ్రాంతి తీసుకునే సమయాలు లేవు. తీర్పు దినం బహుమానాల కొరకైన దినంగా ఉంటుంది.

నేర్చుకోవటం అనేది కష్టం గనుక జీవితమనేది కూడా కష్టమే. ఆదాము హవ్వలు నిబంధనను అతిక్రమించిన తర్వాత ఇది ఎప్పుడూ కష్టంగానే ఉంటూ వచ్చింది. దేవుడు మానవాళిని తన సన్నిధిలో నుండి బయటకు త్రోసి అంతటిని నాశనానికి అప్పగించాడు (రోమా 8:18-25). దేవుని కుమారులు ప్రత్యక్షమయ్యే వరకు ఈ నాశనమగు స్థితి భూమి మీద కొనసాగుతుంది. క్రైస్తవులతో పాటు ప్రతి ఒక్కరు మన నాశనమగు స్థితిలో తీర్పు నొద్ద జరిగే చివరి దత్తత కోసం వేచియుంటున్నాం. ఒకసారి మానవాళి మంచి చెడుల తెలివిని పొందారు మరియు వారు వాటిని ఎరిగిన వారుగా మారారు (ఆది. 3:22). ఆదాము హవ్వలు తాము దిగంబరులుగా మారారని తెలుసుకున్నారు, అలాగే వారు తమ పాపాన్ని కూడా తెలుసుకున్నారు.

మానవాళి ఎరిగినవారైయున్నారు. మానవులు చైతన్యాన్ని కలిగియున్నారు. ఫలవంతమైనదేదో నాశనకరమైనదేదో క్రైస్తవులు ఇంకా ఎక్కువ తెలుసుకున్న వారైయుండాలి. హెబ్రీ క్రైస్తవులు వారి విశ్వాసాన్ని పోగొట్టుకోవటానికి, మంచి చెడులు సరిగా వివేచింపలేకపోవటమే ప్రధాన కారణం (హెబ్రీ. 5:14). మనం అనుదినం ఎదుర్కొనే జీవిత సంఘటనలను బట్టి మంచి ఏమిటి చెడు ఏమిటి అనే దానిని మనం గ్రహించాల్సిన అవసరత ఉంది. మొదటే మనం మంచిని ఎన్నుకోవాలి, లేదంటే చెడు మనల్ని జయిస్తుంది (రోమా 12:21; 16:19). చెడును ఎన్నుకోవడమనేది మానసికంగా ఆరోగ్యకరమైన నిర్ణయం కాదు. చెడును ఎన్నుకోవడాన్ని బట్టి అనేక సమస్యలు వస్తాయి. ఇతర ప్రజలు చెడును ఎన్నుకున్నప్పుడు క్రైస్తవులు అనేక శోధనలను తప్పక సహించాలి. క్రైస్తవులు సమస్యలను పరిష్కరించటం నేర్చుకుని, శోధనలను నేర్చుకునే అవకాశాలుగా పరిగణించి ఆనందించాలి. సమస్యలు పరిష్కరించటంలో ఉన్న నొప్పిని బట్టి కొంత మంది సమస్యలను తీర్చటాన్ని తప్పించు కుంటారు. సామెతపరంగా చెప్పాలంటే వారు కళ్లు నెత్తికెక్కినట్లు జీవిస్తారు.

మనం నేర్చుకోవాలంటే **ఆలోచించవలసి వుంది** గనుక చాలా మందికి నేర్చుకోవడం అనేది ఒక సమస్య. ఆలోచించటం అనేది బద్ధకస్తులకు ఒక సమస్య. మానవుని యొక్క అనేక లోపాల వెనుక ఉన్న అపరాధం సోమరితనమే (తీతు. 1:12). మనకు లోతుగా తెలిసిన (con-

scious) వాటి విషయమై మనం ఎక్కువ ఎరిగిన వారమైయుండాలి (conscious). ప్రజలందరూ చాలా చురుకైన అసంకల్పిత స్థితి గల మనస్సును (sub-conscious mind) కలిగియున్నారు. మన గురించి మనం లోకాన్ని ఎలా చూస్తామో అనే దానిని ఇది నియంత్రిస్తుంది. అక్కడే మన విలువ పద్ధతి దాచబడి ఉంటుంది. నేర్చుకొను ప్రక్రియలోనే మనం "సత్య సంబంధం" కాని వాటిని మనస్సాక్షి యొద్దకు తెస్తాము. యోహాను 18:37. కొన్ని సందర్భాలలో మంచి అని చెడు అని మనం నిర్ణయించిన వాటిని దేవుడు ఏది మంచి, ఏది చెడు అని చెప్తున్నాడో దానితో పోల్చుకుని వాటిని మనం సరిచేసుకోవాల్సి ఉంది. మన వ్యక్తిత్వాల నుండి వచ్చే కొన్ని అభివృద్ధి చెందిన ఉద్రేక వైఖరులు చెడు నుండి వచ్చినవైయుండచ్చు. వాటిని సరిచేసుకోవడానికి మనం తిరిగి నేర్చుకోగలం (re-learn).

శ్రమ అనేది బాధపెట్టేదైయుండగా, అది చెడ్డది అనే ఒక చెడు వైఖరిని చాలా మంది ప్రజలు వృద్ధి చేసుకున్నారు. ఇతరుల వలెనె యేసు శ్రమపడి బాధ పొందాడు. ఆయన తప్పుడు వైఖరిని కలిగియున్నాడా? క్రైస్తవులందరూ ఆలోచించి నేర్చుకోనవసరం లేదా? యేసు ఆలోచించినట్లుగా ఆలోచించటానికి క్రైస్తవులు నేర్చుకోవాల్సిన అవసరత ఉంది (1 కొరింథీ. 2:16). నీతి నిమిత్తమై శ్రమపడటం అనేది బాధపెట్టవచ్చు; అయినా, ఇది యోగ్యమైన వైఖరి మరియు ఇది సంతోషాన్ని ఉత్పత్తి చేస్తుంది. గెలుపు యొక్క ఆనందాన్ని బట్టి లేదా గెలుపు యొక్క నిరీక్షణను బట్టి శ్రమ ద్వారా కలిగే బాధ పోతుంది. సంతోషం అనేది గురిగా ఉండదు. యేసు వలె ఉండటమే గురి. సవాళ్లను ఎదుర్కొని వాటితో సమానంగా మారు ఫలితంగా సంతోషం వస్తుంది. తర్వాత సవాలు కోసం గెలుపు మనల్ని సిద్ధపరుస్తుంది. కాని ఓడిపోవుటమనేది తర్వాతి సవాలును మరింత కష్టతరం చేస్తుంది. ఎందుకు? దీనికి జవాబు ఏమిటంటే, సవాలును ఎదుర్కొని దానితో సమానంగా మారటం ఎంతో బలమైన ఆరోగ్యకరమైన గుణం -ఇది క్రైస్తవులలో ఉంచబడింది. మన జీవితాలలో తర్వాత సవాలును ఎదుర్కోవటానికి అవసరమైనదే ధైర్యవంతమైన గుణం (మత్తయి 7:24-27; ఫిలిప్పీ. 3:12-14).

యోగ్యకరమైన అన్ని నైపుణ్యతలు శ్రమ సాధకం చేత ముందుగా జరుగుతాయి. పని నుండి పదవీ విరమణ చేయటానికి సరిపడినంత డబ్బు అనేది నైతికమైన పనిని వృద్ధి చేయదు (2 థెస్స. 3:10-13). పనిచేయటానికి ఒకని స్వభావం యొక్క క్రమశిక్షణ అనేది మంచి గుణాన్ని నిర్మిస్తుంది (1 థెస్స. 2:9). యోగ్యమైన శ్రమకంతటికి క్రమశిక్షణ అనేది తాళపు చెవి వంటిది. కొన్ని శ్రమలు యోగ్యమైనవి కావు. శ్రమ అనేది ఖచ్చితంగా నీతి నిమిత్తమై వుండాలి.

ప్రజలు సాధారణంగా హింసలను భౌతిక దుఃఖాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. హింసకు సంతోషాన్ని జత చేయడం మనలో కొంత మందికి కష్టం కావచ్చు. మన వాక్య భాగంలో ఉన్న సవాలు ఇదే. సంతోషం మనల్ని వెంబడించాలంటే సాధకము చేయబడే విశ్వాసాన్ని మనం కలిగియుంటే చాలు (ఫిలిప్పీ. 3:7-12). మన హింస ద్వారా ఆశీర్వాదం రావాలంటే మన హింస తప్పకుండా నీతి నిమిత్తమై వుండాలి. మనం అనేక హింసలను కలిగియున్నాం, అలాగే అనేక హింసలను మనం ఎదుర్కొనబోతున్నాం. మన శోధనలలో మనం సంతోషిస్తామా లేదా అనేదే ప్రశ్న (రోమా 5:3). మనం గనుక నీతి నిమిత్తం మాత్రమే హింసింపబడితే మనం తప్పక సంతోషంగా ఉంటామని యేసుక్రీస్తు అభయమిస్తున్నాడు.

లోకంలో ఉన్న అనేక మంది ఎదుర్కొంటున్న హింస, నీతి నిమిత్తం కాకుండా ఎక్కువ ఇతర కారణాల కోసం ఉన్నదనటం వాస్తవం. వారి స్వంత దుర్నీతి క్రియలను బట్టి, చట్టమునకు వ్యతిరేకమైన వారి పనులను బట్టి వారు శ్రమపడుచున్నారు. పాపము అజ్ఞాతి క్రమమైనది (1 యోహాను 3:4). దేవుని నీతి కొరకైన మన వాంఛ, మన ఆకలిదప్పుల అవసరతలను తీర్చునంత బలమైనదైతే మనం సంతృప్తిపరచ బడతామని నాల్గో పాఠంలో మనం నేర్చుకున్నాము. మన స్వాభావిక కోరికలు సంతృప్తిని పొందుతాయి, లేదా మన కోరికల కొరకు ఒక నిరీక్షణను కలిగియుంటాము. మనం సంతోషంగా ఉంటాము. మన చిత్తాన్ని లేదా మన ఇష్టాన్ని దేవుని నీతికి మనం అప్పగించుకున్నప్పుడు మన స్వాభావిక కోరికలను మనం నెరవేర్చుకుంటాము. మనం దేవుని ఆత్మీయ జీవ నియమాన్ని బట్టి నడుస్తున్నాము. దేవుని ఆత్మీయ నియమాల ప్రకారం మనం జీవించినప్పుడు మనం హింసింపబడిననూ ఎల్లప్పుడూ ఆశీర్వదింప బడతాము.

అజ్ఞాతిక్రమ జీవితాన్ని (lawless life) జీవించిన వారు కూడా హింసను అనుభవిస్తారు, కాని వారు సంతోషంగా ఉండలేరు. వారిలో సమస్య లేదని సమస్య అంతా బయటే ఉందని వారు భావిస్తారు. ఇట్టి ప్రతికూలమైన పరిస్థితిని గ్రహించమని క్రైస్తవులకు పేతురు హెచ్చరిక ఇచ్చాడు. మన నిరీక్షణను గూర్చి ప్రజలకు చెప్పినందుకు వారు మనల్ని దూషించినప్పుడు, మనమెలా ప్రతిస్పందిస్తామో అని మనం జాగ్రత్తగా ఉండాలి, లేదంటే అక్కడ నుండి ఒక అపరాధ భావంతో కూడిన మనస్సాక్షిని మనం వెంట తెచ్చుకుంటాము (1 పేతురు 3:13-17). క్రైస్తవ అభివృద్ధిని నాశనం చేయడానికి అపరాధ భావంతో కూడిన మనస్సాక్షి కంటే మరొకటి ఏదీ లేదు.

మత్తయి 5:11లో నీతిమంతులైన ప్రజల యొక్క హింసను గూర్చి యేసు మాట్లాడాడు. హింస, చెడు ప్రేరేపణతో మనుష్యుల నుండి వస్తూ ఉంది. సాతాను చేత పూర్తిగా లొంగదీయబడిన చెడ్డ ప్రజలు ఈ లోకంలో ఉన్నారు. ప్రభువు నామంలో సేవ చేసే వారిని ఆ చెడ్డ ప్రజలు హింసించడానికి ప్రయత్నిస్తారు. దేవుని నీతిని వెదికే వారికి హాని తలపెట్టాలని అబద్ధమాడతారు. ఈ దూషణలు, చెడ్డమాటలు గనుక యేసుక్రీస్తును బట్టి మనం పొందితే వీటిని సంతోషంగా అంగీకరించమని ఆయన క్రైస్తవులమైన మనల్ని ప్రోత్సహిస్తున్నాడు. పరలోకమందు గొప్ప

బహుమానాన్ని ఆయన వాగ్దానం చేస్తున్నాడు. దేవుని రాజ్యంలో బిడ్డ వలె ఉండటానికి నిత్యజీవమను గొప్ప వాగ్దానాన్ని బట్టి ఒక క్రైస్తవుడు ఎలాంటి శ్రమనైనా ఎదుర్కొంటాడు. మృతుల పునరుత్థానాన్ని బట్టి మన భద్రతతో కూడిన అక్కరలకు వచ్చే అన్ని ప్రమాదాలను మనం సంతోషంగా ఎదుర్కొనగలం. మనం ధైర్యం గలిగి ఉండగలం. పరలోకంలో పిరికి వారైన ప్రజలు ఉండరు (ప్రకటన 21:8). విశ్వాసం చేత నడవటం అనేది పిరికితనం గల దారి నుండి వేరుగా నడవటం. ఈ పదం గ్రీకు పదమైన "డెయిలోస్" (deilos) నుండి అనువదింపబడింది. ఈ పదం యొక్క అర్థమేమిటంటే భీతి, దిగులు, వీటి ద్వారా విశ్వాసం లేకపోవటం:- భయం వస్తుంది.

యేసుక్రీస్తును బట్టి శ్రమపడటం అంటే ఏమిటి? మనం శ్రమపడు ప్రదేశాలు రెండున్నాయి. **ఒకటి** మన చెడు వైఖరులను ఆయన యొక్క ఆరోగ్యకరమైన వైఖరుల వలె మార్చుకోవటానికి ప్రయత్నించినప్పుడు, ఈ క్రొత్త వైఖరులతో మనం పనిచేసే టప్పుడు కొన్నిసార్లు మనం ఇతర ప్రజలకు లాభంగా ప్రయోజనంగా ఉంటాము. ఇది జరగాలని మనం ఖచ్చితంగా ఆశించాలి. అది జరుగుతుందని మనకు తెలిస్తే మనం ఆశ్చర్యపడము. ప్రజల కోసం మనం చేయాలని ప్రయత్నించే మంచిని వారు ఎల్లప్పుడూ అభినందించరు. అంటే ఇది హింస వంటిది. ఇది మన తోటి క్రైస్తవుల నుండే రావచ్చు. మనం కలిగియున్న అవే స్వభావాలను క్రైస్తవులందరిలోను ఉండాలని మనం ఆశించరాదు. సంఘంలో ఆత్మీయ అభివృద్ధి కోసం మనం అనుమతించబడాలి.

మనం హింసను అనుభవించే **రెండవ** ప్రదేశము ఏమిటంటే లోకానికి యేసుక్రీస్తు యొక్క బోధలను మనం చెప్పడానికి ప్రయత్నించినప్పుడు, మనం హింస పొందుతాం. యేసు బోధలు చెడును బయటపెడ్తాయి; కేవలం బహిరంగంగా ఒప్పుకున్న చెడును మాత్రమే కాదు కాని అవిశ్వాసులుగా తమ్మును తాము కనుపరచుకునేవారిని కూడా యేసు బోధలు వెల్లడి చేస్తాయి (యోహాను 3:20). మంచి చెడులను గూర్చి వారు స్వంత తత్వాన్ని కలిగియున్నారు. దేవుని నీతిని మనం బయల్పరచినప్పుడు వారు మనల్ని హింసిస్తారు. ఎందుకంటే ఇది వారిని వెలుగులోనికి తెచ్చి వారి తప్పులను వెల్లడిచేస్తుంది. వారు మంచి వారని తమ్మును తాము ఒప్పించుకుంటారు. వారు మంచి కోసం నిలబడ్డారని ఇతరులను కూడా ఒప్పింపచేస్తారు, కాని దేవుని చిత్తం వారు దుర్నీతిపరులని తెలియజేస్తుంది. కొంత మంది మార్పు పొందుతారు కాని కొంతమంది క్రైస్తవులను దూషించి నిందిస్తారు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. మన వాక్యభాగమందున్న వైఖరి మొదట ఉన్న ఏడు వైఖరుల కంటె ఎక్కువ సవాలుకరమైనదిగా ఎందుకు ఉంది?
2. హింసింపబడటం అనే వైఖరిని ఇష్టపడటానికి ముందు కొంత మంది ప్రజల్లో రావాల్సిన మార్పు పేరు ఏమిటి?
3. సువార్తలలో అది బయల్పరచబడినట్లుగా హింసింపబడుటను గూర్చిన యేసు వైఖరిని సంక్షిప్తపరచండి.
4. బాప్తిస్మమిచ్చు యోహాను సంతోషంగా మరణించిన వ్యక్తి అని మనం ఏ తలంపుతో నమ్మాలి?
5. శ్రమతో పాలు తయారు చేసిన కొన్ని సంబంధాలు ఏమిటి?
6. 1 పేతురు 4:1లో ఉన్న పేతురు మాటలను వివరించండి.
7. నీతి నిమిత్తమై శ్రమనొందు వైఖరిని హెబ్రీ గ్రంథకర్త ఎలా తేటపరిచాడు?
8. ఏ పరిస్థితిలో చాలా మంది ప్రజలు శ్రమపడే వైఖరిని కలిగియుండటానికి సిద్ధంగా ఉన్నారు?
9. సాధారణంగా, దేవుని నిబంధనను అతిక్రమించిన ఆదాము హవ్వల ఫలితం ఏమిటి?
10. మానవాళి మంచి చెడులను తెలుసుకున్న తర్వాత ప్రాముఖ్యమైనదిగా మారింది ఏమిటి?
11. జీవితాన్ని కష్టతరం చేసే కొన్ని విషయాలను పేర్కొనండి.
12. జీవితం యొక్క కష్టాలకు సోమరితనం కారణమెలా అవుతుంది?
13. యేసు కోసం క్రైస్తవులు శ్రమపడు రెండు విభిన్న ప్రదేశాలు ఏమిటి?
14. క్రైస్తవులమైన మనం ధన్యతలను సాధకము చేస్తున్నప్పుడు ఏమి జరగాలని తప్పక ఆశించాలి?
15. లోకానికి యేసు బోధలను మనం ప్రకటించినప్పుడు అది చెడును వెల్లడి చేస్తుంది, అయితే సమాజంలో ఉన్న మంచి పౌరుల నుండి హింస వస్తుందని మనం ఎందుకు ఆశించాలి?